
Toli Velugu 27.01.26_Layout 1 1/27/2026 8:25 AM Page 1

జాతీయ దిన పత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..




నిజామాబాద్ | సంపుటి : 01 | సంచిక : 19 | పేజీలు : 4 | మంగళవారం 27 జనవరి 2026 | వెల : 2/-

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి




- హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి
- 'లీడర్‌షిప్ ఇన్ 21వ శతాబ్దం' కోర్సులో చేరిక
- భారీ హిమపాతం, ప్రతికూల వాతావరణంలోనే తరగతులకు హాజరు
- సీఎం అమెరికా పర్యటనపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు
- ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకే ప్రాధాన్యతా? అని ప్రశ్న

వివరాలు 2 లో..

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంతోష్ రావుకు సిట్ నోటీసులు

- మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశాలు
- బీఆర్ఎస్ పార్టీలో కీలక నాయకుడిగా ఉన్న సంతోష్ రావు
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావులను విచారించిన సిట్


Office of the
Asst. Commissioner of Police,
Jubilee Hills Division, Hyderabad.
Dated: 26-01-2026

No. 243/CR/PS-PG/Hyd/24-26

NOTICE U/S. 160 Cr.P.C

Sub:- For appearance before the undersigned for examination in connection with further investigation - Reg.

Ref:- Cr.No.243/2024 U/Sec. 166, 409, 427, 201, 120 (B) r/w. 34 IPC; Sec 3 of PDPP Act; Sec. 65. 66, 66 (F)(1)(B)(2) 70 of I.T. Act 2000 of P.S. Panjagutta, Hyderabad.

* * *

With reference to the above cited subject, it is to submit that, on 10.03.2024, a case in Crime No. 243/2024 U/s. 166, 409, 427, 201, 120(B) r/w 34 IPC& Sec. 3 of PDPP Act 1984 Sec 65, 66, 66 (F)(1)(B)(2) & 70 of Information Technology Act of P.S. Panjagutta, Hyderabad has been registered and it is under further investigation.

The investigation made in this case, it is revealed that you are acquainted with the few facts and circumstances of this case.

Hence, you are requested to appear in person before the undersigned for examination for the purpose of further investigation upon receipt of this notice on 27-01-2026 at 15:00 hours, at ACP Office, Jubilee Hills, Hyderabad.

Acknowledge the receipt of this notice.

26/1/2026
(P.Venkatagiri)
Asst. Commissioner of Police,
Jubilee Hills Division, Hyderabad.

To
Sri Joginipally Santosh Rao,
Member of Parliament, Rajya Sabha, BRS Party,
r/o: Villa No. 36, Aparna Orchids, Kondapur, Hyderabad

Asst. Commissioner of Police
Jubilee Hills Division, Hyderabad.



డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. నేడు (జనవరి 27) మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇటీవలే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారించారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు సిట్ దర్యాప్తు బృందం నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

**ఇవి రాజకీయ కక్ష సాధింపు చర్యలే – హరీశ్ రావు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు...

మిగతా 2 లో..

## గణతంత్ర వేడుకల్లో అపశ్రుతి.. మంత్రి వాకిటికి త్రుటిలో తప్పిన ప్రమాదం

- మక్తల్ గణతంత్ర వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరికి తప్పిన ప్రమాదం
- జెండా ఎగరేస్తుండగా మధ్యలోకి విరిగిపడిన కర్ర
- వేగంగా పక్కకు జరిగి సురక్షితంగా బయటపడ్డ మంత్రి
- ఘటనలో మరో వ్యక్తికి స్వల్ప గాయాలు.. ఆసుపత్రికి తరలింపు





డెస్క్, జనవరి 26 : (తొలివెలుగు) నారాయణపేట జిల్లా మక్తల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అపశ్రుతి చోటుచేసుకుంది. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఎగురవేస్తుండగా, జెండా కర్ర విరిగిపడటంతో ప్రమాదం త్రుటిలో తప్పింది. ఈ ఘటనలో మంత్రి సురక్షితంగా బయటపడగా, మరొక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారిక కార్యక్రమం ..

2

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసంతృప్తి ఉంది

### - కోదండరాం సంచలన వ్యాఖ్యలు

- ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతామన్న కోదండరాం
- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తామన్న కోదండరాం
- కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టీకరణ



వివరాలు 2 లో..

## నేడు గవర్నర్‌ను కలవనున్న కేటీఆర్ బృందం



నిత్యం నిఘా, డెస్క్, జనవరి 26 : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రేపు కలవనుంది. సింగరేణి వ్యవహారంపై వారు గవర్నర్‌కు సమగ్ర వివరాలు అందజేయనున్నారు. సింగరేణిలో భారీ కుంభకోణం జరిగిందని, ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇతర మంత్రుల పాత్ర ఉందని ఆరోపిస్తూ వారు సాక్ష్యాధారాలతో కూడిన నివేదికను గవర్నర్‌కు సమర్పించనున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ టెండర్ల ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువు సృజన్ రెడ్డికి లబ్ధి చేకూర్చేలా సింగరేణి టెండర్ల నిబంధనలను మార్చారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. సుమారు రూ.6 వేల కోట్ల విలువైన టెండర్లలో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనను తీసుకువచ్చి, తమకు కావలసిన సంస్థలకే టెండర్లు దక్కేలా చేశారని ఆరోపిస్తున్నారు. సింగరేణికి రావాల్సిన లాభాలను పక్కదారి పట్టించి, ఎన్నికల ఖర్చులు, వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నారు. సింగరేణి టెండర్ల ప్రక్రియపై సిట్టింగ్ జడ్జితో లేదా హైకోర్టు న్యాయమూర్తితో లేదా సీబీఐతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ భేటీ



మాధవ్ నగర్ ఆర్‌ఓబీకి సవరించిన రూ.8.68 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు వెల్లడి

తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్న ఎంపీ

2

మంత్రి సానుకూలంగా స్పందించారంటూ ధన్యవాదాలు తెలిపిన అరవింద్

## తెలంగాణలో బీజేపీకి షాక్..

### పార్టీ కి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

- బీజేపీకి ఆరూరి రమేశ్ రాజీనామా
- త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ప్రకటన
- ఎల్లుండిబీఆర్ఎస్‌లో చేరే అవకాశం



వివరాలు 2 లో..

Toli Velugu 27.01.26_Layout 1  1/27/2026  8:25 AM  Page 2



# నేడు బ్యాంకుల సమ్మె... స్తంభించనున్న పలు సేవలు!

- వారానికి 5 రోజుల పని కోసం ప్రభుత్వ బ్యాంకుల సమ్మె
- మంగళవారం దేశవ్యాప్తంగా సేవలకు అంతరాయం
- వరుసగా మూడు రోజులు మూతపడనున్న బ్రాంచులు
- ప్రైవేట్ బ్యాంకుల కార్యకలాపాలు యథాతథం




డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు మంగళవారం అంతరాయం కలగనుంది. వారానికి ఐదు రోజుల పనిదినాలు డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఆదివారం సెలవు, సోమవారం గణతంత్ర దినోత్సవం కావడంతో ఇప్పటికే రెండు రోజులు బ్యాంకులు మూతపడ్డాయి. ఇప్పుడు సమ్మె కారణంగా వరుసగా మూడో రోజు కూడా బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉండవు. ఈ నెల 23న చీఫ్ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గు చూపుతున్నట్లు బ్యాంకు సంఘాలు ప్రకటించాయి. ఈ సమ్మె ప్రభావంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కు క్లియరెన్స్ వంటి సేవలు స్తంభించనున్నాయి. అయితే, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయి. వాటి ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనడం లేదు. యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని అంచనా. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే పలు ప్రభుత్వ బ్యాంకులు తమ కార్యకలాపాలపై సమ్మె ప్రభావం ఉండొచ్చని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చాయి. ప్రతి నెలా మొదటి, మూడు, ఐదో శనివారాలు బ్యాంకులు పనిచేస్తున్నాయి. అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలన్నది ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్. దీనిపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో ఒప్పందం కుదిరినా, ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంతోష్ రావుకు సిట్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సిట్ నోటీసులను రాజకీయ కక్ష సాధింపు కోసం ఒక ఆయుధంగా వాడుకోవడం పరిపాటిగా మారిందని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, దోపిడీని ఆధారాలతో సహా బయటపెట్టేందుకు బీఆర్ఎస్ నేతల బృందం రేపు సాయంత్రం గవర్నర్‌ను కలవనున్న నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే హడావుడిగా సంతోష్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారని హరీశ్ రావు విమర్శించారు. గతంలో తాను బొగ్గు కుంభకోణం అంశాన్ని బయటపెట్టినప్పుడు తనకూ నోటీసులు ఇచ్చారని, అదే అంశాన్ని కేటీఆర్ ప్రస్తావించినప్పుడు ఆయనకూ సిట్ నోటీసులు పంపారని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కక్ష సాధించడమేనని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ రాజకీయాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, బొగ్గు కుంభకోణం వెనుక ఉన్న నిజాలు బయటకు వస్తూనే ఉన్నాయని హరీశ్ రావు పేర్కొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో అపశ్రుతి.. మంత్రి వాకిటికి త్రుటిలో తప్పిన ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..


ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీహరి, మువ్వన్నెల జెండాను ఆవిష్కరించేందుకు తాడును లాగారు. అదే సమయంలో బరువును తట్టుకోలేక జెండా కర్ర మధ్యలోకి విరిగిపోయింది. విరిగిన కర్ర మంత్రిపై పడబోతుండగా, ఆయన అప్రమత్తమై వెంటనే పక్కకు తప్పుకున్నారు. దీంతో ఆయనకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అయితే, విరిగిన కర్ర ముక్క అక్కడే ఉన్న మరో వ్యక్తిపై పడటంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, అధికారులు అతడిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో వేడుకల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. మంత్రి పాల్గొనే కార్యక్రమంలో నాణ్యత లేని కర్రను ఉపయోగించడంపై స్థానికులు అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతున్నారు. ప్రమాదం తర్వాత మంత్రి శ్రీహరి వేడుకలను కొనసాగించి జాతీయ పతాకానికి వందనం సమర్పించారు.

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మసాచుసెట్స్ లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న కెన్నడీ స్కూల్‌లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే కోర్సులో ఆయన చేరారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ప్రోగ్రామ్ ఓరియంటేషన్, సహ విద్యార్థుల పరిచయంతో తరగతులు మొదలయ్యాయని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఈ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వివిధ తరగతులు, కేస్ స్టడీ అనాలిసిస్, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్ పాల్గొంటున్నారు. ఈ కోర్సులో భాగంగా ఆయన ఇతర విద్యార్థులతో కలిసి అసైన్‌మెంట్లు, హోంవర్క్, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంటుంది. జనవరి 30 వరకు ఈ తరగతులు కొనసాగుతాయి. కోర్సు పూర్తయ్యాక రేవంత్ రెడ్డి హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఇలాంటి కోర్సులో చేరడం ఇదే తొలిసారని సీఎంవో పేర్కొంది. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి వచ్చిన వారు ఈ తరగతులకు హాజరవుతున్నారు. మరోవైపు, బోస్టన్ ప్రాంతంలో 'ఫెర్న్' అనే మంచు తుపాను కారణంగా అత్యవసర పరిస్థితి నెలకొంది. రెండు అడుగుల మేర హిమపాతం, మైనస్ 20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ రేవంత్ రెడ్డి తరగతులకు హాజరవుతున్నారు. గత వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా అమెరికా వెళ్లారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో కోర్సులో చేరడంపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పించింది. నాయకత్వం అనేది స్వల్పకాలిక కోర్సుల ద్వారా కాకుండా, పాలన, జవాబుదారీతనం, క్షేత్రస్థాయిలో ఫలితాల ద్వారా నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ వ్యాఖ్యానించారు. "ఇలాంటి అకడమిక్ కోర్సులను జీవితంలో ముందే పూర్తి చేయాల్సింది కదా?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అసలైన తరగతి గది ఆయన పాలిస్తున్న రాష్ట్రమే కానీ, విదేశీ క్యాంపస్ కాదని ఎద్దేవా చేశారు. ఈ పర్యటన ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ఉందని, దీనికి అవుతున్న ఖర్చుపైనా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు.

## తెలంగాణలో బీజేపీకి షాక్..
### పార్టీ కి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి


AROORI RAMESH
M.A., (LL.B.)
Ex M.L.A. Wardhannapet - 107
TELANGANA STATE

HNK : H.No: 1-1-374, Prashanth Nagar, Near NIT, Hanamkonda, Warangal Dist, Telangana
Mobile: 9494326666
Office: 0870-2459811
Resi: 0870-2430275
Email ID : arooriramesh6666@gmail.com

Date:26-01-2026.

పత్రిక ప్రకటన

భారతీయ జనతా పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. నాకు ఇన్ని రోజులు సహకరించిన బీజేపీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

భారత రాష్ట్ర సమితి అధిష్టానం ఆహ్వానం మేరకు నా ఇంటి పార్టీ బీఆర్ఎస్ లోకి త్వరలో పలువురు నాయకులు, నా అనుచరులు, అభిమానులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో భారీ ఎత్తున చేరాలని నిర్ణయించుకున్నాను.

కృతజ్ఞతలతో

మీ

అరూరి రమేష్,
వర్థన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు.



మొదటిపేజీ తరువాయి..

డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వర్ధన్నపేట మాజీ శాసనసభ్యుడు ఆరూరి రమేశ్ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో తాను బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, బీఆర్ఎస్ ఆహ్వానం మేరకు తన ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్‌లోకి త్వరలో వెళుతున్నానని ఆయన పేర్కొన్నారు. పలువురు నాయకులు, అనుచరులతో కలిసి త్వరలో బీఆర్ఎస్‌లో చేరతానని వెల్లడించారు. ఇంతకాలం తనకు సహకరించిన బీజేపీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఎల్లుండి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉంది. ఆరూరి రమేశ్ గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. గతంలో ఆయన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. ఇప్పుడు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసంతృప్తి ఉంది
### - కోదండరాం సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొన్నాయని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీకి తమ నిర్ణయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీని సంప్రదించామని, ఆ పార్టీ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని ఆయన అన్నారు. తాము మాత్రం పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డపై ఉందని కోదండరాం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బందీ కానివ్వబోమని ఉద్ఘాటించారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనని ఆయన వెల్లడించారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసినప్పుడు లేని భయం, విచారణ సమయంలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అమరవీరుల త్యాగంతో సాధించిన తెలంగాణలో ప్రజలు పదేళ్లు అధికారమిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని దుయ్యబట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ నిరంకుశ పాలన అంతం కావాలని, ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఒక ప్రయత్నం జరగాలని, ప్రభుత్వంలో తమకు భాగస్వామ్యం ఉండాలని కోరుకున్నామని ఆయన అన్నారు. ఈ కారణాల వల్లే తామంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు పలికామని కోదండరాం తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

డెస్క్, జనవరి 26 (తొలివెలుగు) : తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన ఒక పని నిమిత్తం తాను మంత్రిని కలిశానని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారంటూ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన విషయాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. గత 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మాధవ్ నగర్ ఆర్‌ఓబీ 193కి సవరించిన అదనపు రూ. 8.68 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని తాను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశానని ఆయన పేర్కొన్నారు. తన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. తక్షణమే మంజూరు ఉత్తర్వులను జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారని వెల్లడించారు.

Toli Velugu 27.01.26_Layout 1 1/27/2026 8:25 AM Page 3



# ఘనంగా గణతంత్ర వేడుకలు

- చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం



చౌటుప్పల్, జనవరి 26 (తొలివెలుగు): జిల్లా కేంద్రంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి విధి నిర్వహణలో చూపిన అంకితభావానికి గాను జిల్లా స్థాయి 'ఉత్తమ సేవా పురస్కారం' సోమవారం ప్రదానం చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా శేఖర్ రెడ్డి ఈ అవార్డును స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించడం, భూసేకరణ, పాలనాపరమైన అంశాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ పురస్కారం లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు శేఖర్ రెడ్డి సేవలను అభినందించారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని అన్నారు.

# ఆశ్రమంలో అన్నదాన 'సేవ'

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ ఉమెన్స్ క్లబ్ ఉదారత
- శ్రీ యాదాద్రి సేవ ఆశ్రమంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- చౌటుప్పల్ శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశేష సేవా కార్యక్రమాలు
- శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్: ఎడ్ల హిమబిందు





చౌటుప్పల్, జనవరి 26 (తొలివెలుగు): యాదాద్రి భువనగిరి జిల్లా పెద్దకొండూరులోని శ్రీ యాదాద్రి సేవ ఆశ్రమంలో 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్‌కు చెందిన శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో విశేష సేవా కార్యక్రమాలు చేపట్టారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో నివసిస్తున్న వారికి క్లబ్ సభ్యులు పూర్తి రోజంతా అన్నదాన కార్యక్రమం (ఫుల్ డే మీల్స్) నిర్వహించారు. దేశభక్తిని ఆచరణలో చూపించడంతో పాటు, సేవా భావనను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్ ఎడ్ల హిమబిందు రెడ్డి నేతృత్వంలో విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య స్పాన్సర్‌గా ఎడ్ల అక్షయ రెడ్డి వ్యవహరించారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీ ఉమెన్స్ క్లబ్ సభ్యుల సేవా దృక్పథాన్ని కొనియాడుతూ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దీపిక, నాగలక్ష్మి, శివాంజలి, శ్రీలత, అరుణ, శ్రీవిద్య, ఫర్హీనా పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు.

# విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

- ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ప్రిన్సిపల్ బి. శిరీష





చౌటుప్పల్, జనవరి 26 (తొలివెలుగు): విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని అలవరచుకుని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి. శిరీష అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి. శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుని వారి ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతిబింబించే రాజ్యాంగ స్ఫూర్తిని గణతంత్ర దినోత్సవం మనకు గుర్తుచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు

- గణతంత్ర వేడుకల్లో జిల్లా అభివృద్ధి ప్రగతిని వివరించిన కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి, జనవరి 26 (తొలివెలుగు): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని డీసీపీ అక్షాంష్ యాదవ్ తో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ అక్షాంష్ యాదవ్, డీఆర్వో జయమ్మ, ఆర్డీవోలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, ల్యాప్‌టాప్‌లు, వీల్‌చైర్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా విద్యుత్ బిల్లుల మినహాయింపు అమలవుతున్నట్లు తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా పథకాల కింద కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, గంధమల్ల జలాశయం, కాలువల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది పని దినాలు కల్పించగా, పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల మంజూరు కొనసాగుతున్నాయని చెప్పారు. విద్య, ఆరోగ్యం, గిరిజన, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలతో విద్యార్థులు, నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. పరిశ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరిగాయని, పోలీసు శాఖ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపే దిశగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

# డిజిటల్ బోధనతో విద్యార్థులకు మేలు

## - మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి




రామన్నపేట, జనవరి 26 (తొలివెలుగు): విద్యార్థులకు డిజిటల్ విద్యను అందిస్తే పోటీ ప్రపంచంలో ముందంజలో నిలుస్తారని వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాసుల నిర్వహణ కోసం స్మార్ట్ టీవీని ఏర్పాటు చేశారు. గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల నరేందర్ రెడ్డి తన సొంత నిధులతో రూ.30 వేల విలువైన స్మార్ట్ టీవీని పాఠశాలకు అందజేయగా, దానిని మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు ఆడియో--విజువల్ లెర్నింగ్ మెటీరియల్ అందుబాటులోకి వస్తుందని, జాతీయ స్థాయి పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. డిజిటల్ విద్య విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని, మేధోశక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్, ఉపసర్పంచ్ మిరియాల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు పళ్ళే మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

Toli Velugu 27.01.26_Layout 1 1/27/2026 8:25 AM Page 4



# విద్యతోనే దేశోన్నతి

- శాస్త్ర ది న్యూ ఏజ్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్



సూర్యాపేట, జనవరి 26 (తొలివెలుగు): స్థానిక శాస్త్ర ది న్యూ ఏజ్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా ఎన్‌సీసీ విద్యార్థుల మార్చ్ పాస్ట్, పిరమిడ్ ప్రదర్శనలు క్రమశిక్షణకు అద్దం పట్టాయి. పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ జహంగీర్, సురేందర్, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఉత్తమ' ఏపీఎంగా చౌటుప్పల్ అధికారి

- 100 శాతం లక్ష్య సాధనతో జిల్లాలో అగ్రస్థానం
- చౌటుప్పల్ ఏపీఎం యాదయ్య కు జిల్లా ఉత్తమ పురస్కారం



చౌటుప్పల్, జనవరి 26 (తొలివెలుగు): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో చౌటుప్పల్ మండలం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా చౌటుప్పల్ ఏపీఎం యాదయ్యకు జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారం లభించింది. మండలంలో బ్యాంక్ లింకేజీ, ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్, సీఐఎఫ్ రికవరీల్లో 100 శాతం లక్ష్యాలను సాధించడంతో పాటు, శ్రీనిధి రికవరీలో 94 శాతం ప్రగతి సాధించినందుకు గాను ఈ అవార్డు అందజేశారు. అన్ని విభాగాల్లో చౌటుప్పల్ మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడంలో ఏపీఎం యాదయ్య కీలక పాత్ర పోషించారని జిల్లా అధికారులు ప్రశంసించారు. నిరంతర పర్యవేక్షణ, విభాగాల మధ్య సమన్వయం, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి తీసుకున్న ప్రత్యేక చర్యలే ఈ విజయానికి ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఏపీఎం యాదయ్యను ఘనంగా అభినందించారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి.

- 340 మంది విద్యార్థులకు పెన్నుల సెట్ బహూకరణ
- గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్



రామన్నపేట, జనవరి 26 (తొలివెలుగు): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ సూచించారు. సోమవారం వెల్లంకి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా తన సొంత నిధులతో 340 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 విలువైన పెన్నుల సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, కూరేళ్ళ నరసింహాచారి, ఉపసర్పంచ్ మిర్యాల రాజకుమార్, లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్, ఏఏపిసి చైర్మన్ ఉదయ రాణి, వార్డు సభ్యులు నకిరేకంటి నరేష్, గువ్వగోని మల్లమ్మ, మిర్యాల జగన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఏఎస్ఐగా కాట్రగడ్డ శ్రీనివాసు

- గణతంత్ర వేడుకల్లో ప్రశంస పత్రం అందజేత



చౌటుప్పల్, జనవరి 26 (తొలివెలుగు): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఏఎస్ఐగా ఎంపికైన కాట్రగడ్డ శ్రీనివాసుకు అవార్డు తో పాటు ప్రశంస పత్రం లభించింది. భువనగిరిలో సోమవారం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ ఆకాంక్ష యాదవ్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం దక్కింది. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం ద్వారా మంచి గుర్తింపు పొందారు. ఇంతకు ముందు కూడా శ్రీనివాసు ఇండియన్ పోలీస్ మెడల్‌తో పాటు పలు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణను తన కర్తవ్యంగా భావిస్తూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు. అదేవిధంగా చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. సుధీర్ రెడ్డికి కూడా ఉత్తమ సేవలకుగాను ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యతతోనే దేశాభివృద్ధి

- రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 'గణతంత్రం'



సూర్యాపేట టౌన్, జనవరి 26 (తొలివెలుగు): స్థానిక రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం శోభాయమానంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు సాయిని వెంకన్న మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని, రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే బాధ్యతలను విస్మరించకూడదని పేర్కొన్నారు. టౌన్ అధ్యక్షులు పంతంగి కృష్ణ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి వల్లాల జానీ, ఉపాధ్యక్షులు ఎస్‌కే షబ్బీర్, కార్యదర్శి మెరుగు వెంకన్న, సహాయ కార్యదర్శి గంగరబోయిన నరేష్‌తో పాటు గౌరవ సలహాదారులు జిల్లేపల్లి రాంబాబు, ఈదుల సుదర్శన్, గుడిగాని అరుణ్, కనుకు మవిన్ తదితరులు పాల్గొన్నారు.

# పులిగిల్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ పల్లెర్ల అనూష



వలిగొండ, జనవరి 26 (తొలివెలుగు): వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ పల్లెర్ల అనూష జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం సాగిన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం వంటి గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొమ్మిడి లక్ష్మా రెడ్డి, జక్క వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ వడ్డేమాని దేవేందర్, కళ్ళెం సుదర్శన్ రెడ్డి, వాకిటి రాంరెడ్డి, బుగ్గ వెంకటేశం, పాశం స్వామి, పైల్ల మల్లారెడ్డి, బుగ్గ మనోజ్, బుగ్గ మల్లేష్, వార్డు సభ్యులు వేముల నాగరాజు, వేముల పుష్ప, వేముల అనిత, పర్వతం సంతోష్, పినింటి ఉమారాణి, కంచి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో అభివృద్ధి లేకపోవడంతో కాంగ్రెస్ పై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్ర విమర్శ



పరకాల, జనవరి 26 (తొలివెలుగు) : పరకాల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోషల్ మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయ్యినా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏది ఒకటైనా అమలు కాలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటే, చేసేది వేరే అని, వారి పాలన అసత్య ప్రచారాలు, మోసాల పునాదులపై నడుస్తోందని చెప్పారు. చల్లా ధర్మారెడ్డి విమర్శించారు, బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పూర్తయిన అభివృద్ధి పనులకు రంగులు వేసి మళ్లీ ప్రారంభించడం, గతంలో అమలు చేసిన శిలాఫలకలను ధ్వంసం చేసి కొత్తవి ఏర్పాటు చేయడం మాత్రమే జరుగుతోందని. కొత్తగా మంజూరైన అభివృద్ధి పనులు పరకాలో లేవని, సంక్షేమ పథకాలు గల్లంతయ్యాయని, కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడం, రైతులపై మోసాలు జరిగాయని పేర్కొన్నారు. అతనివారి ప్రకారం, స్థానిక ఎమ్మెల్యేకు పరకాలో అభివృద్ధి కనిపించడం లేదని, ప్రజల మధ్య అభివృద్ధి ఉన్నదో లేదో అడిగి తెలిసేలా సమాధానాలు ఇవ్వాల్సిందని సూచించారు. వంద పడకల ఆసుపత్రి, దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్–నాన్ వెజ్ మార్కెట్, డిగ్రీ కాలేజ్ పూర్తి కాలేదని స్థానిక ఎమ్మెల్యే వివరించాలి. మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నందున ప్రభుత్వ చర్యల లోపాన్ని కూడా ఆయన కొంతమంది మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పాలనను కోరుతున్నారని, వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.